పౌష్టికాహారంతోనే తల్లి బిడ్డలు ఆరోగ్యం

నవతెలంగాణ-మిడ్జిల్



అంగన్వాడీ కేంద్రాలలో బాలంతలకు గర్భవతులకు అందిస్తున్న పౌష్టికాహారం తీసుకుంటే గర్భవతులు తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్వైజర్ సావిత్రి అన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని బైరంపల్లి అంగ న్వాడి కేంద్రంలో, మహిళా దినోత్సవ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గర్భవతులు బాలింతలు అంగన్వాడి సెంటర్లో ఇస్తున్న పాలు గుడ్లు అంగన్వాడి సెంటర్లకు వచ్చి తినాలని తెలిపారు. తల్లులు ఆరోగ్యంగా ఉంటేనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని వైద్య సిబ్బంది సూచనలు తప్ప కుండా పాటించాలని సూచించారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, లీలావతి, మంజుల, సంతోషమ్మ, మహేశ్వరి , ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

శనివారం | మార్చి 02, 2024 | www.navatelangana.com

విద్యుత్ జీరో బిల్ అమలు

నవతెలంగాణ- బాలానగర్

రాష్ట్ర ప్రభుత్వం గృహ వినియోగదారులకు 200 యూనిట్ల కంటే తక్కువగా ఉన్న గృహాలకు జీరో బిల్లును అమలు చేయాలని ఆదేశాల మేరకు మండల విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం గృహ వినియోగదారులకు జిల్లా ఓటీసీ సెల్ చైర్మన్ తిరుపతి అందజేశారు. బాలానగర్మం 37 గ్రామపంచాయతీ గిరిజన తండాలలోలో విద్యుత్ అధికారులు తో కలిసి జీరో బిల్ ను పరిశీలించి జీరో బిల్లును అందజేస్తున్నారు.200 ఉచిత విద్యుత్ పథకం ప్రారంభించారు. విద్యుత్ అధికారులు. జిల్లా చైర్మన్ తిరుపతి అధికారులు పంపిణీ చేస్తున్న బిల్లులు ప్రజలకు



అందించారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారంగా అమలు చెయ్యడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

విద్యార్థులకు అవార్డులందజేత



నవతెలంగాణ -మహబూబ్‌నగర్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రోబోటిక్స్ లో నైపుణ్యం సాధించిన విద్యార్థులకు అవార్డులు వచ్చినట్లు మహాత్మా గాంధీ రోడ్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్ చారి తెలిపారు. శుక్రవారం సోహం అకాడమీ ఆఫ్ ఎక్సలెన్స్ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలో శిల్పారామం నందు నిర్వహించారు. రోబోటిక్స్ లో నైపుణ్యం సాధించిన విద్యార్థులకు అవార్డులను ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 17 జిల్లాల నుండి 252 ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నట్లు వరకు తెలిపారు. అందులో రోబోటిక్స్ నందు నైపుణ్యం సాధించిన ఆ పది పాఠశాలలో పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మహాత్మా గాంధీ రోడ్ పాఠశాల ప్రథమ స్థానంలో ఎంపికైనందుకు సంతోషంగా ఉందన్నారు. మా పాఠశాల విద్యార్థినులు జ్ఞానిక, ఆయేషాలు రోబోటిక్స్ నందు నైపుణ్యం సాధించి, ఇన్నోవేషన్ అకంప్లిష్ మెంట్ అవార్డు, మాస్టర్ ఇన్ రోబోటిక్స్ లో ప్రథమ స్థాయి అవార్డు పొందారు. రోబోటిక్ అవార్డ్స్ పొందిన జ్ఞానిక, ఆయేషాలను ప్రధానోపాధ్యాయులు జగదీశ్వరాచారి,సైన్సు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

విద్యార్థుల్లో ధైర్యం పెంచడానికి టెలీమానస్ : డీఐఈఓ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పరీక్ష కేంద్రాల దగ్గర టెలి మానస్ టోల్ ఫ్రీ సేవల ద్వారా విద్యార్థులకు ధైర్యం పెంచడానికి విస్తృత ప్రచారం చేస్తున్నామని జిల్లా ఇంటర్మెట్ అధికారి శ్రీధర్ సుమన్ తెలిపారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియేట్ ప్రథమ సం. ఆంగ్లం పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. చీఫ్ సెక్రెటరీ గారి ఆదేశానుసారం అన్ని పరీక్షా కేంద్రాల్లో "టెలీ మానస్" టోల్ ఫ్రీ సేవల గురించి బ్యానర్లు, పోస్టర్లు ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు. విద్యార్థుల్లో పరీక్షల సమయంలో ఉండే భయం, ఆందోళనలను తొలగి ంచడానికి టోల్ ఫ్రీ సంఖ్యకు ఫోన్ చేసి సైకాలజిస్టులచే తగు సలహాలు, సూ చనలు పొందాలని సూచించారు. చిన్న చిన్న విషయాలకు విద్యార్థులు అధైర్య పడకుండా నిర్భయంగా పరీక్షల్లో తమ ప్రతిభను కనబర్చాలని తెలిపారు. 33 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం ఆంగ్ల పరీక్షకు గాను మొత్తం 11426 మంది విద్యార్థులకు గాను 11026 మంది హాజర య్యారు. 400 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. హాజరైనవారిలో మొత్తం ప్రథమ సం. 9085 జనరల్ , 1941 ఒకేషనల్ విద్యార్థులున్నారు. ఇంటర్ బోర్డు నియమ నిబంధనల మేరకు పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి పోలీసు బందోబస్తు కోసం ఏర్పాటు చేసారు. విద్యార్థుల సౌకర్యార్థం ప్రతీ కేంద్రంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం చీఫ్ సూపరింటెండెంట్లు, అడిషనల్ సీయస్,డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, డీఈసీ సభ్యులు ఉమా మహేశ్వర్, రవీందర్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాదిగ అమరవీరుల త్యాగం మరువలేనిది



నవతెలంగాణ- మిడ్జిల్

మాదిగల న్యాయమైన డిమాండ్ కోసం గత 30 సంవత్సరాల నుంచి శాంతియుతంగా ఉద్యమాలు చేస్తున్న పాలకుల ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో ఉద్యమకారుల మరణం తీరని లోటని ఎంఎస్ పి పాలమూరు ఉమ్మడి జిల్లా కన్వీనర్ టైగర్ జంగయ్య మాదిగ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో మిడ్జిల్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సురేష్ మాది ఆధ్వర్యంలో అమరుల చిత్రపటాలకు పూల మాలలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమర వీరుల ఆశయాలను కొనసాగిస్తామన్నారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బరిగేల బాలయ్య మాదిగ, గణేష్ మాదిగ,కృష్ణ, శేఖర్, పరుశురాం,లాలయ్య,మహేష్,సురేష్,చింటూ,రాము,శేఖర్,చందు తదితరులు పాల్గొన్నారు.

వరి పంటను పరిశీలన



నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని నాగినూని పల్లి గ్రామంలో శుక్రవారం వ్యవసాయ అధికారి కృపాకర్ రెడ్డి వారి పంటను పరిశీలించారు. వరి పంట తెలుగులో బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

అయోధ్యకు బయలుదేరిన మిడ్జిల్ రామ భక్తులు

నవ తెలంగాణ- మిడ్జిల్

అయోధ్య రామయ్య దర్శనానికి మిడ్జిల్ రామభక్తులు శుక్రవారం ఆస్తా స్పెషల్ ట్రైన్ జడ్చర్ల నుండి బయలు దేరుతుంది. ఆ ట్రైన్లో మిడ్జిల్ మండలం నుండి వెళ్తున్న రామభక్తులకు మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ ,వారికి శుభాకాంక్షలు తెలిపారు .మీ ప్రయాణం సాఫీగా జరగాలని అయోధ్య రామయ్య దర్శనం మరియు కాశి విశ్వనాధుని స్వాములవారి దర్శనాలు విజయవంతంగా ముగించుకొని తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి , ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నిరంజన్ గౌడ్ ,బీజేపీ మండల అధ్యక్షులు కావలి నరేందర్ కాంచనపల్లి ఉపసర్పంచ్ శేఖర్ నాయకులు నాగేష్, అయోధ్య రామయ్య దర్శనానికి వెళ్లిన భక్తులు వై వెంకటేష్, రాఘవేందర్ రెడ్డి, రవి ప్రకాష్ రెడ్డి ,ప్రదీప్ రెడ్డి, బుచ్చిరెడ్డి, వెంకటేష్ , సాకలి రామకృష్ణ,నర్సింలు గౌడ్, నిరంజన్, అరవింద్, నరేష్ చారి, జోగు రాము, నరసింహ,శ్రీను నాయక్, రాజు నాయక్ ,అంజనేయులు నాయక్, పి భాస్కర్ ,నాయక్ ,రవీందర్ నాయక్ తదితరులు ఉన్నారు.

కేసీఆర్ ద్రోహం వల్లే నదులలో

నీటి వాటాను కోల్పోయాం



- కృష్ణ వాటా సాధించని అసమర్థుడు కేసీఆర్
- దక్షిణ తెలంగాణపై గత పాలకుల వివక్ష
- మేడిగడ్డను బొందల గడ్డగా మార్చారు
- కేసీఆర్ కుటుంబ ధన దాహానికి కాళేశ్వరం బలి
- వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బండారం బయటపెడతాం

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కేసీఆర్ ద్రోహం వల్లే నదులలో నీటి వాటాను కోల్పోయామని , ఆంధ్ర పాలకుల మెప్పుకోసం నది జలాల వాటాలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలంగాణకు తీరని ద్రోహం చేశారని సీడబ్ల్యూసీ మెంబర్ మాజీ ఎమ్మెల్యే వంశీ చంద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో ఉన్న కురుమూర్తి ,రాయ ఉదండాపూర్ ,లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్లను ఎమ్మెల్యేలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా గెలిపించి ఆయనకు రాజకీయ భవిష్యత్తు ఇస్తే పాలమూరుకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు.కాలేశ్వరం కేసీఆర్ కుటుంబ ధనదానికి పరాకాష్ట నేడు అది బొందలగడ్డగా మారిందని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పక్కన మహబూబ్‌నగర్ ఇద్దరు మంత్రులు శ్రీనివాస్ గౌడ్ ,నిరంజన్ రెడ్డి చెంచాలుగా మారి ప్రాజెక్టులు నీరుగార్చారని ఆయన దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 ఏండ్లలో దక్షిణ తెలంగాణకు తీరని ద్రోహం చేశారన్నారు. ఉత్తర తెలంగాణలో ఏదో అద్భుతం అని నిర్మించిన కాళేశ్వరం నేడు కుంగి లక్షల కోట్ల ప్రజాధనం వృధా అయ్యిందన్నారు. శాసనసభ ఎన్నికల్లో ఓటు రూపంలో బుద్ధి చెప్పిన బీఆర్ఎస్ నాయకులకు కనువిప్పు కలగలేదన్నారు. కాంట్రాక్టర్లు నాయకులు కలిసి కక్కుర్తి పడినందునే నేడు కాళేశ్వరం కృంగిపోయిందని ఆయన మండిపడ్డారు. కాళేశ్వరం పద్ధతిలో నిర్మించిన పాలమూరు రంగారెడ్డి లాంటి భారీ ప్రాజెక్టుల సైతం నాచురకంగా ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. టీఆర్ఎస్ గజదొంగలంతా కలిసి నేడు మేడిగడ్డ ఎందుకు వెళుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు అవినీతి చే శా ఎ వా

తెలుసుకోవడానికి వెళుతున్నారా అని ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు భూమి పూజ సందర్భంగా ఇక్కడే ఉచ్చి వేసుకొని పనులు పూర్తి చేయిస్తానన్న కేసీఆర్ ఎందుకు నిర్లక్ష్యం చేశారని ప్రశ్నించారు.12.42 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించాల్సిన ప్రాజెక్టు నుండి చుక్క నీరైనా ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించాలి. కృష్ణ బేసిన్ ఏరియా. 68 శాతం ఉండగా 577 టిఎంసిల నీరు రావాల్సి ఉండగా 299 టీఎంసీలకే ఎందుకు ఒప్పుకున్నారని ఆయన





నిలదీశారు.అసమర్ధ ముఖ్యమంత్రి కనీసం 299 టీఎంసీల నీరునైనా ఉపయోగించుకోలేదని ఆయన అన్నారు. పాలమూరుకు రావలసిన నీళ్లు ఆంధ్రకు దోచి పెట్టడం తప్ప ఈ జిల్లాకు ఒరగా పెట్టింది ఏమి లేదన్నారు.సంగమేశ్వర రాయలసీమ ద్వారా 92,000 క్యూసెక్కుల నీటిని తరలిస్తుంటే ప్రేక్షక పాత్ర పోషించార ని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ మంత్రి రోజా మెప్పుకోసం 11 టీఎంసీల నీటిని తరలించడానికి ఒప్పుకోవడం దారుణం అన్నారు. ఇంజనీర్ డిజైనర్ అని నేనే అని చెప్పుకున్న కెసిఆర్ కూలిపోవడానికి కూడా కేసీఆర్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ నాయకుల తీరు మారకుంటే ఇక ఓట్లతో కాకుండా ఏట్లతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. చిన్నచిన్న వర్షాలకే పగుళ్లు పడి మట్టి కొట్టుకుపోతున్న ప్రాజెక్టు పనుల నాసిరకానికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టును పూర్తిచేసి కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాకుండా చేతల ప్రభుత్వమని నిరూపించుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పరిశీలనలో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి షాదనగర్ ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ ,జడ్చర్ల ఎమ్మెల్యే ,అనిరుద్ రెడ్డి ఎమ్మెల్యే ,వాకిట శ్రీహరి, నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- సీడబ్ల్యూసీ మెంబర్ చల్లా వంశీచంద్రారెడ్డి
- టీఆర్ఎస్ కు డిపాజిట్లు కూడా రాకుండా ఓడిస్తాం

దమ్ముంటే ఉదండాపూర్ రిజర్వాయర్ ని సందర్శించాలి

దొంగ పేర్లతో రిజర్వాయర్లు డబ్బులు స్వాహా



నవతెలంగాణ- జడ్చర్ల

80శాతం పూర్తయిందని చెప్పుకున్న టీఆర్ఎస్ నాయకులు, 30 శాతం పూర్తికాని రిజర్వాయర్‌ను అబద్ధాల మాటలతో 80 శాతం పూర్తయిందని ప్రజలను మోసం చేశారని , దొంగ పేర్లతో రిజర్వాయర్ల డబ్బులు స్వాహా చేశారని సీడబ్ల్యూ సీ ప్రత్యేక ఆహ్వానితులు చల్ల వంశిచంద్ రెడ్డి అన్నారు. ఈరోజు కరివేనా ఉదండాపూర్ లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని శాసన సభ్యులు అందరూ కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హమి లేకున్నా భూమి ఉందని బినామీ పేర్లతో డబ్బులు స్వాహా చేశారన్నారు. ఆర్ఎస్ఆర్ ప్యాకేజీ ఇవ్వకుండా భూ నిర్వాసితులను మోసం చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వం, మేడి గడ్డ సందర్శించడం కాదు పక్కనే ఉన్న ఉదండాపూర్ రిజర్వాయర్ సందర్శించి ప్రజలకు చెప్పాలన్నారు.ఏ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి కాకపోవడమే కాక పూర్తి అయిందని చెప్పి ప్రజలను మోసం చేసిందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి కమిషన్లకు ప్రకృతి పడి ప్రాజెక్టు కాంట్రాక్టులను ఆంధ్ర ప్రాంతం వారికి ఇవ్వడం వలన సకాలంలో భూనివాసులకు డబ్బులు అందకపోగా ఇచ్చిన డబ్బులు కూడా మూడు సంవత్సరాల తర్వాత ఇవ్వడం వల్ల రైతులు ఎక్కడ కూడా భూమి కొనలేని పరిస్థితి టిఆర్ఎస్ నాయకులు మాత్రం కమిషన్లతో వేల ఎకరాలు కొనడం జరిగిందన్నారు. కట్టుకోవడానికి ఇల్లు లేని పరిస్థితిలో భూ నిర్వాసితులు ఉంటే మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాత్రం వెయ్యి గజాలలో ఇల్లు కట్టుకున్నాడు. ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వమును ఎలక్షన్లలో ఓడించడం జరిగిందన్నారు.. రాబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో కూడా డిపాజిట్లు లేకుండా ఓడిస్తామని అంటున్నారు దమ్ముంటే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను మహబూబ్‌నగర్ నుండి పోటీ చేయాలని అంటున్నారు డిపాజిట్లు కూడా రాకుండా ఓడిస్తామని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు, వీలైనంత త్వరలో ఉదండాపూర్ రిజర్వాయర్ భూ నిర్వాసితులకు ఆర్ఎస్ఆర్ ప్యాకేజీ వచ్చేలాగా చూస్తా అన్నారు ఉదండాపూర్ భూనిర్వాసుల కోసం అసెంబ్లీ లు కూడా ప్రస్తావించడం జరిగింది. టిఆర్ఎస్ ప్రభుత్వం లాగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను రైతులను మోసం చేయదు అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుంది అన్నారు జడ్చర్ల నియోజకవర్గ ప్రజల కోసం తన ఎప్పుడు నిరంతరం శ్రమిస్తూనే ఉంటాను అని అన్నారు, ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మెల్యేలు యేన్నం శ్రీనివాస్ రెడ్డి, జనంపల్లి అనిరుద్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, జి మధుసూదన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు

సర్టిఫికెట్లు అందజేత

- ప్రజా వైద్యశాల ఎండి మధుసూదన్ రెడ్డి , ప్రతిభ
- సృజనాత్మకతను వెలికి తీయడానికే పోటి పరీక్షలు





మహబూబ్ నగర్ : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలిగి తీయడానికి పోటీ పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయని సుశ్రుత ప్రజా వైద్యశాల డాక్టర్స్ మధుసూదన్ రెడ్డి, ప్రతిభ అన్నారు. శుక్రవారం పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన సభ అంబేద్కర్ కళా భవనంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూర్వ ఎస్ఎఫ్ఐ నాయకులు సుశ్రుత ప్రజా వైద్యశాల ఎండి ప్రతిభ ,మధుసూదన్ రెడ్డి, జయప్రకాష్ నారాయణ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ రవికుమార్ , ప్రైవేట్ జూనియర్ కళాశాల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు విజేత వెంకట్ రెడ్డి , హాజరై మాట్లాడుతూ, విద్యార్థి దశలో ఉన్నప్పుడు ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో సభ్యత్వం తీసుకొని అనేక రకాలుగా ఉద్యమాలు చేశా మన్నారు. మెడికల్ కళాశాలలో రెండు సంవత్సర కాలం పాటు కళాశాల ప్రెసిడెంట్ గా ఉండి ఎన్నో హక్కులు సాధించుకున్నామని తెలిపారు. ఎస్ఎఫ్ఐ నేర్పించిన క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి వచ్చామని వారు గుర్తుచేశారు.క్రమశిక్షణకు మారుపేరే ఎస్ఎఫ్ఐని వారు తెలిపారు. ఎస్ఎఫ్ఐ ఉద్యమం ధర్నాలు రాస్తారోకోలు కాకుండా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకంతాన్ని వెలికి తీయడానికి ఇలాంటి పోటీ పరీక్షలు ఎన్నెన్నో నిర్వహిస్తారని అన్నారు. ప్రతిభ కనబరిచిన ప్రతి పాఠశాలకు మొదటి , రెండవ బహుమతు అంద జేశా మన్నారు.జిల్లా మొదటి పంచవటి హై స్కూల్ నందిని రెడ్డికి బహుమతి రూ.10 వేలు. రెయిన్ బో స్కూల్ రెండో బహు మతి 5 వేలు సయ్యద్ మిస్బాహుద్దీన్‌కు. స్నేహస్ సాయి రిషి స్కూల్ మూడో బహుమతి 3 వేలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భరత్, ప్రశాంత్ నాయకులు నందు, శ్రీనాథ్, రమాదేవి, రాము తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణా అనుమతులు రద్దు చేయాలి : ఎంపీపీ

మిడ్జిల్ :ప్రభుత్వ అనుమతుల పేరుతో ఇసుకను అక్రమ రవాణ చేస్తున్నారని, ఇసుకకు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని ఎంపీపీ సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇసుక అనుమతులను రద్దు చేయాలని స్థానిక టీఆర్ఎస్ నాయకులతో కలిసి తహసీల్దార్ రాజు నాయక్ పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణం కోసం ఇచ్చిన ఇసుక అనుమతులు వెంటనే రద్దు చేయా లని కోరారు. అనుమతుల పేరుతో చెల్లుబాటు కానీ వేబిల్లులతో ఎలాంటి పర్యవేక్షణ లేకుండా ఒక వేబిల్లుతో ఒక ట్రిప్పర్ ఉదయం నుండి సాయంత్రం వరకు ఒక వేబిల్లుతో దాదాపు 5 నుండి 6 ట్రిప్పులు నడుపుతున్న అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. టిప్పర్లు లోడింగ్ చేస్తున్న సమయాన్ని పొందపరచకుండా ఒక్క వేబిల్ తోటి 10 20 టిప్పులు తరలిస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని తెలిపారు. అంతేకాకుండా అనుమతుల్లో ఒక టిప్పర్ లోడుకు ఎంత అనుమతి తీసుకున్న విషయం బయట పెట్టక అందుకు బదులుగా దాదాపు 27 నుంచి 30 టన్నులు ఇసుకను తరలిస్తూ ప్రభుత్వ అదయానికి



గండి కొడుతున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు.అనుమతులు ఇచ్చిన దగ్గర కాకుండా బయటకు అమ్ముతు న్నారని వారు ఆరోపించారు.ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నటువంటి వారి అనుమతులను వెంటనే రద్దు చేయాలని కోరారు. అనంతరం తహసీల్దార్ రాజు నాయక్ మాట్లాడుతూ జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తనని ఎంపీపీకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాలు, నాయకులు జగన్ గౌడ్,గోపాల్ ముదిరాజ్, మంద భీమ్ రాజ్, సురేష్ కుమార్, జగన్ గౌడ్,రాములు,రామ్ చరణ్,సురేష్, పాల్గొన్నారు.

రాజకీయం, వ్యవసాయం ఒకే గాటిన కట్టొద్దు : మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

నవ తెలంగాణ- వనపర్తి

రాజకీయం, వ్యవసాయం ఒకే గాటిన కట్టొద్దని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రభుత్వానికి సూచించారు. మేడిగడ్డ పర్యటనలో భాగంగా నిరంజన్ రెడ్డి మీడియా తో మాట్లాడారు. తప్పులు జరిగి ఉంటే ఉన్నతస్థాయి విచారణ జరిపి శిక్షలు పడేలా చూడాలని సూచించారు. అంతేగాని రైతుల పొలాలను ఎండబెట్టలేదన్నారు. రైతాంగం ఉసురు పోసుకోవద్దన్నారు. మేడిగడ్డలో కుంగింది మూడు పిల్లర్లేనన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో మేడిగడ్డ ఒక బరాజ్ మాత్రమేనన్నారు. ఇది కాకుండా సుందిళ్ల, అన్నారం బరాజ్ లు, పంప్ హౌస్ లు, అండర్ గ్రౌండ్ టన్నెళ్లు, రిజర్వాయర్లు, ఓపెన్ కెనాళ్లతో 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సిస్టమ్ అభివృద్ధి చేసి ఉన్నదన్నారు. వీటన్నింటినీ పక్కకు పెట్టి కుంగిన మూడు పిల్లర్లను చూపి ఇదే మొత్తం ప్రాజెక్ట్ అని దుర్బుద్ధితో దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని మేడిగడ్డను సరిచేయాలన్నారు. లేకుంటే గడపగడపకూ వెళ్లి రైతులను చైతన్యం చేస్తామన్నారు. ఇంటికో వంద జమచేసి ఇంజనీర్ల సహకారంతో రైతులతోనే దీనిని రిపేర్ చేయించుకుంటామన్నారు. రాజకీయాన్ని, వ్యవసాయాన్ని కాంగ్రెస్ కలిపి చూడొద్దన్నారు. ఏ ప్రభుత్వమైనా రైతుల కడగండ్లు తీర్చాలన్నారు. రైతుబంధు ఇవ్వకున్నా అప్పుచేసి సాగుచేసిన పంటలు ఎండి రైతులు అవస్థపడుతున్నారని చెప్పారు. నీటిలభ్యత కోసమే మేడిగడ్డ బరాజ్ ఏర్పాటు చేశామన్నారు. తుమ్మిడిహెట్టిని వదిలిపెట్టింది అందుకేనన్నారు. ప్రాజెక్టు అంతిమలక్ష్యం రైతులకు సాగునీరు అందించడమేనన్నారు. 2007లో తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత చేవెళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వమే సంకల్పించింది అన్నారు. అప్పుడు రాష్ట్రంలో, కేంద్రంలో,పక్కన మహారాష్ట్రలో అధికారంలో కాంగ్రెస్ ఉన్నదన్నారు.

2007 నుండి 2014 వరకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క అనుమతి తీసుకోలేదన్నారు. ఉమ్మడి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతిపాదనలను మహారాష్ట్ర కాంగ్రెస్ సర్కారు తిరస్కరించిందన్నారు.మహారాష్ట్ర ఒప్పుకోకపోవడం, సిడబ్ల్యూసి నీటి లభ్యత పై ఎగువ రాష్ట్రం వాటా వంటి పరిస్థితుల్లో తెలంగాణ ప్రయోజనం, రైతుల ప్రయోజనం కోసం నిపుణులు ఇతర ప్రభుత్వ ఏజెన్సీల సూచనలను పరిగణలోకి తీసుకొని ఆనాటి ముఖ్యమంత్రి కేసిఆర్ కాళేశ్వరం మల్టీ ఫేస్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు , మహారాష్ట్ర తో ఒప్పందం చేసుకొని రికార్డ్ సమయంలో నిర్మించారన్నారు. కాంగ్రెస్ మాదిరిగా ప్రాజెక్టుల నిర్మాణం దశాబ్దాల పాటు సాగతీయలేదన్నారు. కాళేశ్వరంలో పొరపాటు జరిగితే ఆ తప్పును తేల్చేందుకు ఒక కమిటీ వేయాలని సూచించారు. అది సాంకేతిక తప్పిదమా ? మానవ తప్పిదమా ? అనేది నిర్ధారణ చేయా లన్నారు. ఉద్దేశపూర్వక తప్పిదం అని తేలితే దానికి శిక్షలు వేయాలని, అంతేగాని రాష్ట్రంలోని లక్షలాది మంది రైతు లకు శిక్ష వేస్తారా ? ఇదేం పరిపాలన ? అని ప్రశ్నించారు. , ప్రకాశం బరాజ్ గేట్లు కొట్టుకుపోలేదా ? అని ప్రశ్నించారు. ప్రపంచంలోనే నది నీళ్లను రివర్స్ పంపింగ్ తో వెనక్కి పంపే అరుదైన ప్రాజెక్టు కాళేశ్వరమన్నారు.

ఉమ్రాయాత్రీకుడికి ఘన సన్మానం

నవతెలంగాణ - మహబూబ్‌నగర్

జిల్లా కేంద్రానికి జామీయ మజీద్ మేనేజింగ్ కమిటీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ జకీ ఉమ్రాయాత్ర వెళుతున్న సందర్భంగా శుక్రవారం జుమా నమాజ్ అనంతరం జామీయ మజీద్ లో పలువురు ఘనంగా సన్మానించారు. మతపెద్దలు మాట్లాడుతూ పవిత్ర ఉమ్రాయాత్ర చేయడానికి అవకాశం రావడం అదృష్టమన్నారు. మక్కా షరీఫ్, మదీనాలో ప్రజల క్షేమం కోసం దువా చేయాలని కోరారు. ప్రతి ఒక్క ముస్లిం ఉమ్రా, హజ్ యాత్ర చేసేలా ఆ అల్లా అవకాశం కల్పించాలని కోరారు. అనంతరం ప్రత్యేక దువా చేశారు. కార్యక్రమంలో మౌలానా సఫీర్ అహ్మద్, మౌలానా మొహసిన్ పాషా ఖాద్రీ, జామీయ మజీద్



మేనేజింగ్ కమిటీ అధ్యక్షులు అహ్మద్ సనా, కోశాధికారి మహ్మద్ ఇసాక్, సభ్యులు అబ్దుల్ కలీం, సయ్యద్ సుల్తాన్ తోపాటు జఫర్‌అలీ, సయ్యద్ అఫ్జల్, జహంగీర్ పాషా ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
శనివారం | మార్చి 02, 2024 | www.navatelangana.com

చిన్నారెడ్డిని కలిసిన భూమా కృష్ణవర్ధన్ రెడ్డి



మదనాపురం :తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన వనపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిన్నారెడ్డిని తెలంగాణ కాంగ్రెస్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమా కృష్ణవర్ధన్ రెడ్డి హైదరబాద్‌లో శుక్రవారం మర్యాద పూర్వ కంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛం అందించి శు భాకాంక్షలు తెలిపా రు. కాం గ్రెస్ పార్టీకి ఎనలేని కృషి చేసిన డాక్టర్ చిన్నారెడ్డికి కీలక పదవీని కట్టబెట్టినందుకు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

ప్రేమికుడికి రిమాండ్



ఆత్మకూరు : ఆత్మకూరు మండల పరిధిలోని ఓ గ్రామంలోని యువకుడు ఒక అమ్మాయిని గత మూడు సంవత్సరాలుగా ప్రేమిస్తూ చనువుగా ఉండి ,తిరిగి మరొ కరితో నిశ్చితార్థం కావడంతో ఈ విషయం తెలుసుకున్న ప్రేమికురాలు ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు రాలు ఫిర్యాదు ప్రకారం.. పోలీసులు కేసు నమోదు చేసి న్యాయస్థానానికి పంపడంతో న్యాయ స్థానం రిమాండ్ విధించింది. దీంతో శుక్రవారం రిమాండ్ కు తరలిం చినట్లు ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ టీ శివప్రసాద్ పేర్కొన్నారు.

అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ : వనపర్తి

ఇంటర్, పదో తరగతి వార్షిక పరీక్షలు రాసే విద్యార్థులు నిర్దేశిత సమయం కంటే అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. ఒక నిమిషం ఆలస్యం నిబంధనల వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని మీడియాలో వార్తలు వచ్చిన నేపథ్యంలో ఈ సమీక్షకు ప్రాధాన్యత ఏర్పడింది. ఒక రెండు మూడు నిమిషాలు ఆలస్యం అయినా కానీ విద్యార్థి సరైన కారణం చూపించగలిగితే అట్టి విద్యార్థికి పరీక్ష కేంద్రంలో అనుమతించాలని సూచించారు. సెల్ ఫోన్ తో మాత్రం ఎగ్జామ్ చీఫ్ సుపరిండెంట్ తో సహా ఏ ఒక్కరూ పరీక్ష కేంద్రం లోపలికి తీసుకెళ్లడానికి అనుమతి లేదని సూచించారు. ఒకవేళ ఎవరైనా తీసుకెళితే వారిపై కేసు నమోదు చేయాలని సూచించారు. త్వరలో జరగబోయే పదో తరగతి పరీక్షలకు సైతం ఇవే నిబంధనలు వర్తిస్తాయని తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ఇంటర్ తో పాటుగా, త్వరలో జరగబోయే పదో తరగతి పరీక్షలను కూడా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. విద్యార్థులు నిర్దేశిత సమయం కంటే అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అందుకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులను సరైన సమయానికి నడపాలని సరైన రూట్ నిర్దేశించుకొని విద్యార్థులకు బస్సు అందుబాటులో ఉండే విధంగా ప్రణాళికలు చేసుకోవాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు . అరగంట ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా చూడాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లను అనుమతించేది లేదని,





ఎవరైనా తీసుకెళ్లినట్లు తెలిస్తే కేసు బుక్ చేయడం జరుగుతుందన్నారు. పరీక్షల్లో కాపీయింగ్ కు ఎట్టిపరిస్థితుల్లోనూ ఆకాశం ఇవ్వరాదని పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. అలాంటి ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సి. మద్దిలేటి, జిల్లా విద్యా శాఖ నుండి గణేష్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఆకస్మీకంగా ఎంపీడీవో కార్యాలయం తనిఖీ

వీపనగండ్ల : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని శుక్రవారం జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి యాదయ్య ఆకస్మీకంగా తనిఖీ చేశారు. మండలంలో ఆయా గ్రామాల్లో తాగునీటి సమస్య, పెండింగ్లో ఉన్న పనులు, ఉపాధి పనులు జరుగుతున్నాయా లేదా పలు విషయాలను ఎంపీడీవోని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం అధికారులు జాతీయ గ్రామీణ ఉపాధి పథకం అధికారులు ఎంపీడీవోతో కలిసి యాదయ్యను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో రవి నారాయణ జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, కంప్యూటర్ ఆపరేటర్ అమే ర్, ఏపీవో శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

అంగన్వాడీ కేంద్రంలో సీమంతం



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని తొమ్మిదో వార్డులోని అంగన్వాడీ కేంద్రంలో వార్డు కౌన్సిలర్ రామకృష్ణ దంపతులు వార్డులోని గర్భిణులకు సీమంతం నిర్వహించారు .ఈ సందర్భంగా కమిషనర్ నాగరాజు మాట్లాడుతూ.. కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు సకాలంలో పౌష్టికాహారం అందించాలని, అదేవిధంగా గర్భిణులు ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యకమంలో అంగన్వాడీ టీచర్లు ,ఆశా కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



వీపనగండ్ల : మండలంలోని సంగినేనిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ భవనంలో గర్భిణులకు, బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరావు, ఐ సిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీనారాయణమ్మ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలకు బాలింతలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని పౌష్టికాహారంతోనే ఆరోగ్యం సాధ్యమని వారన్నారు. అంగన్వాడి కేంద్రాలకు గర్భిణీలు బాలింతలు విధిగా వచ్చి పౌష్టికా హారం తీసుకోవాలని కోరారు. ఆరోగ్యం పట్ల పలు సూచనలు, సలహాలు ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు బాలేశ్వర్, పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం ప్రారంభం



ఆత్మకురు : మండలకేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ఇదివరకు పెండింగ్లో ఉన్న ధరణి పోర్టల్ సమస్యలపై దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ ప్రారంభించాలని సూచించడంతో శనివారం మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రారంభమైనది. ధరణి పోర్టల్ సమస్యల దరఖాస్తుల పరిశీలన ప్రారంభమైనది. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజు మాట్లాడితూ.. మండలంలోని వివిధ గ్రామాలకు వివిధ సమస్యలకు సంబంధించిన 52 దరఖాస్తులు ఉన్నట్లు, మరికొన్ని కలెక్టర్ ద్వారా ఉన్నాయి.. మరికొన్ని 18 పాస్ బుక్కులు లేని దరఖాస్తులు ఉన్నట్లు వాటిని గ్రామాల వారీగా విభజించి పరిష్కారం కోసం దరఖాస్తుల అవసరమైన వాటికి పాత ఖాశ్ర ,రికార్డులను పరిశీలించి ఏదైనా పరిష్కారం అయ్యేటటువంటి నివేదిక తయారు చేయాలని,అదేవిధంగా అగ్రిమెంట్లకు సంబంధించి ఉంటే వాటిని పరిశీలించాలని, అదేవిధంగా గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిశీలించి పంచనామ నిర్వహించి నివేదిక తయారు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ చాణక్య ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయమ్మ, సిబ్బంది రాజేంద్రప్రసాద్ ,రాజు, మహమూద్, తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఈ కేవైసీ చేసుకోవాలి

- మండల వ్యవసాయ విస్తరణ అధికారులు

ఆత్మకూరు : మండల పరిధిలోని రైతులు ఇదివరకు పీఎం కిసాన్ రైతుబంధు సహాయం వస్తూ ఉండి, మధ్యలో ఆగిపోయిన వారు బ్యాంక్ అకౌంట్ , ఆధార్ సీడింగ్‌తో ఈ కేవైసీ క్రమబద్ధీకరించుకోవాలని, ఆధార్ బ్యాంక్ అకౌంట్ అనుసంధానం చేసుకోవాలని, అప్పుడే పీ ఎం కిసాన్ డబ్బులు పడతాయని, ఆత్మకూరు వ్యవసాయవిస్తరణ అధికారులు మహేశ్వరి, సింధుజ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఏఐటీయూసీ వనపర్తి ..
జిల్లా సహాయ కార్యదర్శిగా గోపాలకృష్ణ

వనపర్తి : ఏఐటీయూసీ వనపర్తి జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శిగా గోపాలకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులుగా శ్రీహరి, ఏఐటీయూసీ జిల్లా కమిటీ సభ్యులుగా ఆంజనేయులు బాలరాజు, కృష్ణయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జిల్లాలో కార్మికుల ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై ఏఐటీయూసీగా రాజీలేని పోరాటాల నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా నలుమూలలకు ఏఐటీయూసీ విస్తరణకు కృషి చేస్తామని వారు తెలిపారు. అసంఘటితరంగ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

ప్రపంచ వాణిజ్య సంస్థ నుంచి భారత్ బయటకు రావాలి

- బీజేపీ రైతులకు ఇచ్చిన రాతపూర్వక హామీలకు అమలు చేయాలి
- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ .సాగర్

నవతెలంగాణ- వనపర్తి

ప్రపంచ వాణిజ్య సంస్థ నుంచి భారత్ బయటకు రావాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. సాగర్ డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా కమిటీ సమావేశాన్ని శుక్రవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు డీ. బాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా టీ సాగర్ పాల్గొని ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని విదేశీ కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు పూనుకుంటున్నదన్నారు. ఫిబ్రవరి 26న అబుదాబీలో డబ్ల్యూటీఓ కాన్ఫరెన్స్ ప్రారంభం కానుందన్నారు. రైతులకు ఎంఎస్‌పీని మంజూరు చేయకుండా భారత ప్రభుత్వాన్ని బలవంతం చేయడంతో పాటు రైతులకు ఇస్తున్న సబ్సిడీలు తగ్గించాలని ఒత్తిడి చేస్తున్నదన్నారు. ఒత్తిడి చేయడం ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థను ఉపసంహ రించుకోవడానికి డబ్ల్యూటీఓ ఒత్తిడి చేస్తున్నదన్నారు.ఈ ప్రతిపాదనలు రైతులకు, పేద ప్రజలకు, ఆహార భద్రతకు భారతదేశ సార్వభౌమ త్వానికి హానికరమన్నారు. డబ్ల్యూటీఓను భారత దేశం నుంచి తరమాలని పిలుపు నిచ్చారు. రైతుల పోరాటం పై నిర్బంధానికి వ్యతిరేకంగా దేశం అంతటా రైతులను చైతన్యవంతం చేయాలన్నారు.ఢిల్లీ సరిహద్దు ప్రాంతంలో రైతుల నిరసన స్థలంలో రైతుల ట్రాక్టర్లను పోలీసులు ధ్వంసం చేశారన్నారు. రైతులపై అణచివేత ప్రయోగించడం, రైతు ఉద్యమాన్ని ఏకాకిని చేసి విభజించేందుకు కుట్రపన్నారని, ఈ



విభజనతో ఎన్నికల ప్రయోజనం పొందేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.అలాగే మతుల కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలన్నారు. పాడైన ట్రాక్టర్ల మరమ్మతు ఖర్చులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ,గ్రామాన పాదయాత్రలు నిర్వహించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం దిగి రాకపోతే మార్చి 14న ఛలో ఢిల్లీ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని రైతు సోదరులందరూ జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఆందోళనలో పార్టీల కతీతంగా రైతులు, ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎం.డి జబ్బార్, జిల్లా కార్యదర్శి ఎం పరమేశ్వర చారి, జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ పాషా, జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్, జిల్లా నాయకులు ఈశ్వర్, జమ్ములయ్య, తిరుపతయ్య, భీముడు, నవీన్‌లో పాటు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులకు ఘన నివాళి



నవ తెలంగాణ - వీపనగండ్ల

ఎస్సీ వర్గీకరణ సాధన మాదిగ అమరవీరులకు నిజమైన నివాళి అని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు మాదిగ అన్నారు. మాదిగ అమరవీరుల సంస్మరణ కార్యక్రమం వనపర్తి లో ఎమ్మార్పీ ఎస్ జిల్లా కమిటీ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా సమన్వయకర్త గట్టయ్య మాదిగ అమరవీరులకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతి అస్తిత్వం కోసం, ఆత్మగౌరం కోసం హక్కుల కోసం తృణప్రాయంగా ప్రాణాలర్పించిన వీరులు ఎల్లప్పుడు మాదిగ ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారన్నారు ఎస్సీ వర్గీకరణ జరగడం తప్పా, మాదిగలకు సామాజిక , ఆర్థిక , రాజకీయ అభివృద్ధి చెందడానికి మరో మార్గం లేదని అన్నారు. గత పాలకులు చేసిన మోసం, నిర్లక్ష్యం, ద్రోహం వల్లనే ఆ బిడ్డలు యుద్ధంలో నెలకొరిగారని ఆవేదన వ్యక్తం చేశారు. అమరవీరుల త్యాగాలను పలువురు కార్యకర్తలు కొనియాడారు.

పరీక్షా కేంద్రాల వద్ద నిఘా పెంచాలి : కలెక్టర్



నవతెలంగాణ : వనపర్తి

ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద చీఫ్ సూపరింటెండెంట్లు పకడ్బందీగా నిఘా ఉంచాలని, ఎవరైనా అనుమానాస్పదంగా ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై కలెక్టర్ శుక్రవారం చీఫ్ సూపరింటెండెంట్లతో వెబెక్స్ సమావేశం నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడంలో చీఫ్ సూపరింటెండెంట్లదే కీలక బాధ్యత అని ఆదేశించారు. పరీక్షల ప్రశ్నాపత్రాల్ని, సమాధాన పత్రాల్ని చీఫ్ సూపరింటెండెంట్ సమక్షంలోనే తరలించాలని, అది కూడా క్లోజ్డ్ వాహనాల్లోనే తరలించాలని సూచించారు. ఇందుకోసం తహసీల్దార్లతో చీఫ్ సూపరింటెండెంట్లు సమన్వయం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా తహసీల్దార్లు తమ పరిధిలోని పరీక్ష కేంద్రాలను విజిట్ చేయాలని చెప్పారు. పరీక్ష కేంద్రానికి కనీసం వంద మీటర్ల దూరంలో పార్కింగ్ ఉండేలా చూడాలని సూచించారు. సెల్ ఫోన్ తో మాత్రం ఎగ్జామ్ చీఫ్ సుపరిండెంట్ తో సహా ఏ ఒక్కరూ పరీక్ష కేంద్రం లోపలికి తీసుకెళ్లడానికి అనుమతి లేదని సూచించారు. ఒకవేళ ఎవరైనా తీసుకెళితే వారిపై కేసు నమోదు చేయాలని సూచించారు. పరీక్షల్లో కాపీయింగ్ కు ఎట్టిపరిస్థితుల్లోనూ ఆకాశం ఇవ్వరాదని పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. అలాంటి ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. విద్యార్థులంతా నిర్దేశిత సమయం కంటే అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఒక రెండు మూడు నిమిషాలు ఆలస్యం అయినా కానీ విద్యార్థి సరైన కారణం చూపించగలిగితే అట్టి విద్యార్థికి పరీక్ష కేంద్రంలో అనుమతించాలని సూచించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ అమరులకు నివాళి



నవ తెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం సాయంత్రం మండల ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమ పోరాటంలో అమరులైన మాదిగ అమర వీరులకు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.. ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘ నాయకులు మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎన్నో ఏళ్ల నుంచి షెడ్యూల్ కులాల్లో ఏబీసీడీల వర్గీకరణ చేయాలని ఉద్యమ చేస్తున్న సందర్భంలో ఎందరో తమ ప్రాణాల సైతం అర్పించారని అన్నారు. అమరులైన వారికి నివాళులర్పిస్తున్నట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యకమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దండు శ్రీను వాసులు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అజ్జ పాగ లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుముల సోంబాబు, గణపురం శ్రీనివా సులు, కే బాలకృష్ణయ్య, బాబు జగ్జీవన్ సంఘం పట్టణ అధ్యక్షులు జానకి రాములు,కురుమూర్తి ,చిన్నరాయుడు, టీ.రవి తదితరులు పాల్గొన్నారు.

లక్కీ విజేతలకు తీర్థయాత్రలు

వనపర్తి : వనపర్తి పట్టణ కేంద్రంలోని శిరిడి సాయి కాంప్లెక్స్ లోని ప్రేమ్ టైలర్ నానమోని మన్యం ఆధ్వర్యంలో మెన్స్ డే పురస్కరించుకుని 19 నవంబర్ 2023 సంవత్సరం నుండి 29 ఫిబ్రవరి 2024 సంవత్సరం వరకు లీపు సంవత్సరం సందర్భంగా కేకులు కట్ చేసి తమ టైలర్స్ షాప్ లో బట్టలు కుట్టించుకున్న కస్టమర్లకు లక్కీ డిప్ ద్వారా గెలుపొందిన ముగ్గురి విజేతలకు హిందువులకు తిరుపతి, ముస్లింలకు అజ్మీర్ క్రిస్టియన్లకు గోవా యాత్రలకు వెళ్లేందుకు ఈ లక్కీ డిప్ ద్వారా ఏర్పాటు చేశారు. సమాజ సేవలో తన వంతుగా వాతావరణ కాలుష్య నివారణలో భాగంగా ప్లాస్టిక్ బ్యాగులను వాడకుండా తన సొంత ఖర్చులతో కాటన్ బ్యాగులను తయారు చేసి ప్రజలకు పంచడమే కాక ద్విచక్ర వాహనాల రోడ్డు ప్రమాదంలో భాగంగా తలకు హెల్మెట్లను ధరించాలని కొన్ని కార్యక్రమాల ద్వారా హెల్మెట్లను ప్రధానం చేస్తూ ఉంటాడు. ఇందులో భాగంగా తేదీ 29 ఫిబ్రవరి 2024 గురువారం సాయంత్రం ప్రేమ్ టైలర్ ప్రొపెరైటర్ నానమోని మన్యం ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ఆహ్వానితులైన కాంగ్రెస్ పార్టీకి చెందిన వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ అధ్యక్షులు



శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా లక్కీ డిప్పులు తీయగా 1.కె.గోపాల్ తిరుమలాపురం, 2. సి.మన్యం నందిమల్ల గడ్డ, 3. పీ.రాఘవేంద్ర రాజనగరం ముగ్గురిని విజేతలుగా ప్రకటించారు. వీరిని లక్కీ డిప్పు నిబంధనల ప్రకారం విజేతలను తిరుపతి తిరుమల కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామి దర్శనార్థం యాత్రకు పంపించడం జరుగుతుందని ప్రేమ్ టైలర్ నానమోని మన్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీ.కురుమయ్య, ఏసుప్రభు, బ్రహ్మోజీ, ఎం.డీ నయుం, ఎస్.రమేష్, శ్రీనివాస్ రెడ్డి కొత్తకోట, రమేష్ రెడ్డి, రాఘవేందర్, కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాది గ్రస్థులకు
వైద్య సేవలందిచాలి ; ఎస్ఎఫ్ఐ

నవ తెలంగాణ - ఆత్మకూరు

పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి గురువారం రాత్రి చిన్నచింతకుంట మండలం బాధితురాలు జ్వరం ఫిట్స్ రావడంతో హాస్పటల్లో ఎవరూ పట్టించుకోలేదని, అక్కడున్న సిబ్బందిని నిలదీయగా నిర్లక్ష్యపు సమాధానాలు చెప్పున్నారని, సెక్యూరిటీ కూడా మద్యం సేవించి ఉన్నారని, రాత్రి సమయంలో వ్యాధికి గ్రస్తులకు సరైన వైద్య, సేవలు అందడం లేదని, వెంటనే వైద్య సేవలు పటిష్ఠ పరిచేందుకు అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు.



ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ

నవ తెలంగాణ-వంగూరు

రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, మండల కార్యదర్శి శివ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు చంద్రకళ అధ్యక్షతన ఆశా వర్కర్ల జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఎన్నికల కంటే ముందు ఆశ వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఫిక్స్ వేతనం నిర్ణయించాలని, జాబ్‌చార్ట్‌ను ప్రకటించాలన్నారు. అదనపు పనికి అదనపు వేతనం చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించి రికార్డ్స్ అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి ఉమాదేవి, ఉపాధ్యక్షులు సూర్యకళ, సుమతి, సహాయ కార్యదర్శులు సూర్యకళ, ప్రియాంక, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఎంపీ రాములు వల్ల ఒరిగింది ఏమీ లేదు.. !

- ఏ పార్టీలో ఉన్న ప్రజలకు ఆయన చేసింది శూన్యం

నవతెలంగాణ-అచ్చంపేట

ప్రజల ప్రయోజనాల కోసం ప్రజలకు మౌలిక వసతులు కల్పించడానికి పని చేయాల్సిన రాజకీయ నాయకులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం తన కుటుంబ సభ్యుల కోసం ఓటర్లను అదునుగా వాడుకొని స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయ పార్టీలను మారుతున్నారు. ప్రస్తుతం నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు వివిధ పార్టీలలో అవకాశం కల్పిస్తే పదవులను ఆశించారు. వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం ఆరాట పడ్డారు. ఈనాడు ఓటేసిన ఓటర్ల గురించి కానీ పార్టీ జెండా మోసిన కార్యకర్తల కోసం ఏనాడు ఎంపీ రాములు పని చయలేదని, పట్టణంలో చర్చ బలంగా జరుగుతుంది. తెలుగుదేశం పార్టీ ఉన్నప్పుడు రెండు సార్లు ఎమ్మెల్యేగా అచ్చంపేట ప్రజలు అవకాశం కల్పించారు. మళ్లీ తెలంగాణ రాష్ట్రం అనుగ్రహం తర్వాత 2019లో నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులుగా గెలుపొందారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ఏనాడు ప్రజల కోసం ఉపయోగించలేదనీ చర్చ జరుగుతుంది. మళ్లీ ఇప్పుడు తన కొడుకు కోసం వ్యక్తిగత స్వలాభం కోసం ఓటర్లను, పార్టీ కార్యకర్తలను మోసం చేసి బీజేపీలో చేరారు. నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గంలో అత్యధికంగా మాదిగల ఓట్లున్నాయి. దీని ఆసరా చేసుకుని ఏ పార్టీలో ఉన్న మాదిగలు నన్ను గెలిపిస్తారు. అనే ధీమాతో ఈరోజు రాములు బీజేపీలో చేరారనే చర్చ జరుగుతుంది. కానీ వాస్తవానికి నాగర్‌కర్నూల్ జిల్లాలో బీజేపీ అంత ప్రభావం ఉండదనేది ప్రజల విశ్వాసం. తెలుగుదేశం, బీఆర్ఎస్ కార్యకర్తలు ఆయన ప్రవర్తనపైన పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.

వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బరిలో కవిత

నవతెలంగాణ-అచ్చంపేట



వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మండల కేంద్రానికి చెందిన చింత గాళ్ళ శ్రీను భార్య కవిత బరిలో ఉన్నారు. చైర్మన్ పదవిని ఈసారి ప్రభుత్వం ఎస్సీ మహిళకు రిజర్వ్ చేశారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే తర్వాత ఫోటో కాల్ విలువగల పోస్టు వ్యవసాయ మార్కెట్ చైర్మన్. ఇంతటి ప్రాధాన్యత ఉండడంతో చైర్మన్ గిరిపైన పలువురు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ ఎవరికి మొగ్గు చూపుతారని హశావహులు ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్‌లో చాలా ఏళ్లుగా పార్టీ అభివృద్ధి కోసం మండల కేంద్రంలో చింతగాళ్ళ శ్రీను, కవిత తీవ్రంగా కృషి చేశారు. వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పటిష్ట కోసం, బూతు స్థాయి కమిటీలను నిర్మాణం చేయడంలో వీరు తీవ్రంగా కృషి చేశారు. కాంగ్రెస్ నుంచి సర్పంచిగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. అయినప్పటికీ నిరుత్సాహ పడకుండా కాంగ్రెస్ బలోపేతం కోసం అలుపెరుగని కృషి చేశారు. వీరికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి పూర్తి సహకారముంది. సీహెచ్ కవితను మార్కెట్ చైర్మన్‌గా నియమించాలని మండల యూత్ కాంగ్రెస్ నాయకులు బొల్లె లక్ష్మయ్య, శేఖర్ గౌడ్, బొల్లె నరసింహ పలువురు డిమాండ్ చేస్తున్నారు.

మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ



కందనూలు : అభ్యుదయ రచయితల సంఘం ఉమ్మడి జిల్లా మహసభలు ఈనెల 3న జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో సమావేశపు హాల్‌లో నిర్వహిస్తున్నట్లు డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ పెబ్బేటి మల్లికార్జున్, సంఘం జిల్లా అధ్యక్షుడు కల్వకోల్ మద్దిలేటి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మల్లికార్జున్ గ్రంథాలయంలో ఉమ్మడి జిల్లా మహసభల గోడపత్రికలను కవులు, రచయితలు ఆవిష్కరించారు. ఈ మహసభలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత గోరటి వెంకన్న, గౌరవఅతిథులుగా అరసం జాతీయ నాయకులు వేల్పుల నారాయణ, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పల్లెర్ల వీరస్వామి, రాపోలు సుదర్శన్, సలహాదారులు ఆనంద్ జీ, పాలమూరు అధ్యాయన వేదిక అధ్యక్షులు రాఘవాచారి పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో కవులు, రచయితలు వనపట్ల సుబ్బయ్య వహీద్ ఖాన్, ఎదిరెపల్లి కాశన్న, ఇద్రీస్, ఎల్.విజయ, అసిస్టెంట్ ప్రొఫెసర్, క్రాంతి, మంజూల సీనియర్ జర్నలిస్ట్ కందికొండ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు నివారణకు టీకాలు



ఉప్పునుంతల : మండలంలోని తాడూరు గ్రామంలో శుక్రవారం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పశు వైద్యశాల అధికారులు విధి నిర్వహణలో భాగంగా పాడి పశువుల పట్ల రోగ నిరోధక శక్తి పెంపొందించడానికి గాలికుంటు నివారణ కొరకు 202 పశువులకు టీకాలు వేసినట్లు మండల పశు వైద్య అధికారి డాక్టర్ కే.నరేందర్ తెలిపారు. రైతులు అందుబాటులో ఉండి మీ గ్రామానికి కేటాయించిన తేదీల వారిగా తప్పకుండా పశువులకు టీకాలు వేయించాలని రైతులను కోరారు. శనివారం వెల్టూరులో నిర్వహించే గాలికుంటు నివారణ కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేందర్, కమల, బాలకోటి, చెన్నయ్య హబీబ్, రైతులు పాల్గొన్నారు.

కేవీఎన్.రెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

వంగూరు : ఎన్నో ఏళ్ల నుంచి పోరాటం జలసాధన కమిటీలో ప్రత్యేక పాత్ర పోషించి, తన ప్రాణాన్ని లెక్కచేయకుండా రైతన్నల కోసం ముందుకు వచ్చిన కేవీఎన్.రెడ్డి కి ఎమ్మెల్సీ పదవి కట్టబెడితే చట్టసభలో గలం విప్పుతాడని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పండిత్ రావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా రైతులకు ఎన్నో వేల ఎకరాలకు ప్రస్తుతం సాగునీరు అందుతుందంటే కేవీఎన్.రెడ్డి నిరాహార దీక్ష చేసి ముందుకొచ్చిన కేవీన్.రెడ్డికి ఘనత దక్కాలని చెప్పాలన్నారు. ఇటువంటి పోరాటాల ఫలితంగా ప్రజలకి సేవ చేయుటకు తన జీవితాన్ని అంకితం చేయడానికి ముందుకొచ్చిన ఆయనకు కల్వకుర్తి ఎమ్మెల్సీ కట్టబెట్టాలన్నారు.

తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు : ఎస్సై

నాగర్‌కర్నూల్ డెస్క్ : మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని పదర ఎస్సై రాజు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం వాహనాలను తనిఖీ చేస్తూ మాట్లాడారు. వాహనదారులు తప్పనిసరిగా లైసెన్సులు ఉండాలని, లేనియెడల వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనాలను వేగంగా నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

'మల్లురవిని నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించాలి'

బిజినేపల్లి : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ బహదూర్, మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి దేవర కొండ రామచందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కతే ఈశ్వర్, ఎక్స్ ఎంపీపీ పుట్టపాక లక్ష్మయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నాగర్‌కర్నూల్

3

శనివారం | మార్చి 02, 2024 | www.navatelangana.com

మద్దిమడుగు కృష్ణా నదిపైన వంతెన నిర్మాణం ఏర్పాటు చేస్తాం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-అచ్చంపేట



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన మండల పరిధిలోని మద్దిమడుగు సమీపంలోని గీస్గండి కృష్ణానదిపైన వంతెన నిర్మాణానికి కృషి చేస్తామని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. శుక్రవారం పట్టణం లోని రాజీవ్ నగర్ కాలనీలో 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు సౌకర్యంపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో ముందుకు దూసుకుపోతుందని పేద ప్రజలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గీస్గండి వద్ద ఏర్పాటు చేయనున్న వంతెన నిర్మాణం వల్ల రెండు రాష్ట్రాల మధ్య వంతెన నిర్మాణం చేయడంతో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రవాణా సౌకర్యం మెరుగు పడుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజేందర్ న్యాయవాది తదితరులు ఉన్నారు.

ధరణి సమస్యలను త్వరగా పరిష్కరించాలి : కలెక్టర్

నవతెలంగాణ-కందనూలు

జిల్లాలో గల ధరణి సమస్యలను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో శుక్రవారం ధరణి నూతన మార్గదర్శకాలపై ఆర్డీఓలు, తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం శుక్రవారం నుంచి మండల స్థాయిలో నిర్వహించే స్పెషల్ డ్రైవ్‌ను తహసీల్దార్‌లు క్షేత్రస్థాయిలో పర్యటించి ధరణి సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 20 మండలాలలో 2448 ఫిర్యాదులు ధరణి సమస్యలపై తమ దృష్టికి వచ్చాయని, వీటన్నీటికి పరిష్కారం లభించే దిశగా అధికారులు క్షేత్రస్థాయిలో సమీక్షించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. నేటి నుంచి 9 వరకు ప్రతి మండలంలో ధరణి సమస్యలపై తహసీల్దార్ కార్యాలయంలో ప్రజలు తమ భూ సమస్యలకు సంబంధించి ఫిర్యాదు చేసిన వాటి వివరాలను సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో తమ ఫిర్యాదులను సమీక్షించుకోవాలని కలెక్టర్ జిల్లా ప్రజలను కోరారు. జిల్లాలో గ్రీవెన్స్ ల్యాండ్ మేటర్ విషయమై



2323 ఫిర్యాదులు ఉన్నాయని, వివిధ ఖాతాలను ఒకే ఖాతాగా చేయడానికి 125 ఫిర్యాదులు అందాయన్నారు. ఇట్టి ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో సమీక్షించి తగిన పరిష్కారం సూచించాలని తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ధరణి నూతన మార్గదర్శకాల సమస్యల పరిష్కారంపై తహసీల్దార్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ధరణి సంబంధిత సమస్యల పరిష్కారం వివిధ దశలుగా ఉంటుందని తహసీల్దార్, ఆర్డీఓ స్థాయి, కలెక్టర్ స్థాయిలో, సీసీఎల్ఏ పరిధిలలో దరఖాస్తుల పరిష్కారం ఉంటుందని ముఖ్యంగా తహసీల్దార్ స్థాయిలోనే ఎక్కువ సమస్యలు పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రతి తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసుకోవాలని, బృందంలో డిప్యూటీ తహసీల్దార్, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్, సర్వేయర్ తమకు అందుబాటులో ఉన్న రెవెన్యూ సిబ్బందిని వినియోగించుకోవాలన్నారు. గ్రామ పంచాయతీల వారిగా భూ ఫిర్యాదులను పరిశీలించాలని, అన్ని రికార్డుల పరిశీలన అనంతరం తహసీల్దార్ స్థాయిలోనే నివేదిక ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. సేత్వార్, కాస్ర, పహాని, వన్ బి, రిజిస్టర్లు ధరణిలో అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా పెండింగ్ దరఖాస్తులను వాటితో పాటు వచ్చిన డాక్యుమెంట్లను బృందాలు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అసైన్డ్, ఇనాం, భూదాన్, వక్ఫ్, దేవాదాయ భూముల వివరాలు కూడా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. రానున్న 10 రోజుల్లోనే అధికారులు అన్ని దరఖాస్తులను పరిష్కరించాలని ఎలాంటి ఫిర్యాదులు కూడా పెండింగ్‌లో ఉంచరాదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ఆర్డీవోలు, వివిధ మండలాల తహసీల్దార్లు, ధరణి కో-ఆర్డినేటర్ సంపత్, డీటీ బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ శాంతి కుమారిలి

నవతెలంగాణ-కందనూలు

వివిధ వర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం కింద అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరేలా కృషి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి కలెక్టర్లకు సూచించారు. మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాల ద్వారా అర్హత కలిగిన వారందరు ప్రయోజనం



పొందేలా అన్ని ఎంపీడీఓ కార్యాలయాలు, మున్సిపల్ వార్డు ఆఫీసులలో సత్వరమే ప్రజాపాలన సేవా కేంద్రాలను నెలకొల్పాలని ఆదేశించారు. రాష్ట్ర డీజీపీ రవిగుప్తాతో కలిసి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలతో సీఎస్ సమీక్ష నిర్వహించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా దరఖాస్తులు చేసుకోలేకపోయిన అర్హులైన వారితో పాటు, దరఖాస్తులలో సరైన వివరాలు నమోదు చేయని వారి కోసం ప్రజాపాలన సేవా కేంద్రాలను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలన్నారు. కొత్తగా ఏర్పాటైన పలు మండలాలలో ఎంపీడీఓ కార్యాలయాలు లేనందున, అలాంటిచోట తహసీల్దాల్ ఆఫీసులలో ప్రజాపాలన సేవా కేంద్రాలను అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కేంద్రాలు శాశ్వత ప్రాతిపదికన పనిచేసే అవకాశాలు ఉన్నందున, ఇంటర్నెట్ సదుపాయంతో కూడిన కంప్యూటర్ ఏర్పాటు చేస్తూ, డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను నియమించాలన్నారు. వచ్చే సోమవారం నాటికి అన్ని చోట్ల సేవా కేంద్రాలు అందుబాటులోకి వచ్చి పని తీరు ప్రారంభం కావాలని స్పష్టమైన గడువు విధించారు. కార్యాలయాల పని దినాలలో ప్రతి రోజు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5గంటల వరకు సేవ కేంద్రాలు తెరిచి ఉంచాలన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకోలేకపోయిన వారి కోసం కొత్తగా దరఖాస్తులు చేసుకునేందుకు వీలుగా అభయహస్తం దరఖాస్తు ఫారాలను ప్రజాపాలన సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచాలన్నారు. అదేవిధంగా సరైన రీతిలో వివరాలను పొందుపర్చలేకపోయిన దరఖాస్తుదారుల వివరాలను సరిచేస్తూ ఆన్‌లైన్‌లో అప్ డేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ సూచించారు. ముఖ్యంగా వంట గ్యాస్ ఏజెన్సీ పేరు, వినియోగదారుడి నెంబరు, రేషన్ కార్డు వివరాలు, మొబైల్ నెంబరు తదితర వాటిని సరిచేస్తూ ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

టెన్త్, ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి..

ప్రస్తుతం కొనసాగుతున్న ఇంటర్మీడియట్‌తో పాటు, త్వరలో ప్రారంభం కానున్న పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. ఏ చిన్న తప్పిదాలు, అవాంఛనీయ ఘటనలకు సైతం తావులేకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్లను అనుమతించకూడదని, కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. నిర్లక్ష్యానికి తావిస్తూ, అక్రమాలకు ఆస్కారం కల్పించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. పరీక్షల నిర్వహణ తీరును అనునిత్యం సమీక్షిస్తూ, పరీక్షలు ముగిసే వరకు ఎంతో జాగరూకతతో వ్యవహరించాలని కలెక్టర్లకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, కాపీయింగ్ జరిగేందుకు అవకాశమున్న సెంటర్ల వద్ద అదనపు సిబ్బందిని నియమించాలని పోలీస్ కమిషనర్లు, ఎస్పీలకు సూచించారు. అనంతరం కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ మాస్ కాపింగ్ ప్రోత్సహించే వారినీ గుర్తించి నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి విధుల నుండి సస్పెండ్ చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల చుట్టూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, సెల్ఫోన్లను ఎట్టి పరిస్థితులను అనుమతించొద్దని, ఎన్‌సీసీ విద్యార్థుల సేవలను వాడుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ రామేశ్వర్, డీఈవో గోవిందరాజులు, డీఎంహెచ్‌ఓ సుధాకర్ లాల్, ఇంటర్మీడియట్ పరీక్షా నిర్వహణ అధికారి వెంకటరమణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

3న పల్స్ పోలియో



నవతెలంగాణ-కందనూలు

కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుధాకర్ లాల్ పల్స్ పోలియోకు సంబంధించి జిల్లాలోని రూట్ సూపర్వైజర్లందరికీ శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 1-5ఏళ్ల లోపు పిల్లలందరికీ మార్చి 3న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలన్నారు. 4, 5తేదీలలో ఇంటి ఇంటికి వెళ్ళే వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలకు ప్రజలందరూ సహకరించాలన్నారు. నూటికి నూరు శాతం పోలియో చుక్కల్ని వేయాలన్నారు. అదేవిధంగా హెచ్ఆర్‌పి సైట్స్‌లో అనగా ఇటుక బట్టీలు కాలువల త్రవ్వే ప్రదేశాలలో నివసించే వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అక్కడ ఉన్న పిల్లలందరికీ చుక్కలు వేయాలన్నారు. డీఐఓ డా.రవికుమార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు, సూపర్వైజర్లకు ఆన్‌లైన్‌లోనే పల్స్ పోలియో రిపోర్టు ఇవ్వాలన్నారు. రాష్ట్రం, కేంద్రం నుండి పల్స్ పోలియో మానిటర్స్ విజిట్ చేసినప్పుడు వారికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటి డీఎంహెచ్‌ఓ డా.వెంకటదాస్, డా.ప్రదీప్, డీపీఓ రేనయ్య, నరసింహ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల రూట్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : ఈనెల 3న మండలంలోని పల్స్ పోలియో నిర్వహిస్తున్నామని ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఎం.స్వప్న శుక్రవారం తెలిపారు. 0-5ఏళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. మండలంలో 38 పోలియో బూతులు, ఒక మొబైల్ టీంతో పాటు మండల కేంద్రంలోని బస్టాండ్‌లో ఒక పోలియో బూతును ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పర్యవేక్షణ సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్, మొత్తం 180మంది పాల్గొంటున్నారన్నారు. ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయాలన్నారు.

మాక్ పోలింగ్‌తో ఎన్నికలపై అవగాహన



నవతెలంగాణ-కందనూలు

ఎన్నికలపై అవగాహన కార్యక్రమం స్వీప్‌లో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో మాక్ పోలింగ్ నిర్వహించినట్లు డీఆర్‌డీఓ పీడీ చిన్న ఓబులేసు తెలిపారు. ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచాలన్న లక్ష్యంతో, ఓటు విలువ యువత తెలుసుకునేలా కేంద్ర ఎన్నికల సంఘం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఎన్నికల ప్రక్రియ యువత తెలుసుకోవాలని ఉద్దేశంతో మాక్ పోలింగ్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల్లో ఓటును వినియోగించుకోవడంలో నిర్లిప్తంగా ఉండొద్దని యువతను సూచించారు. ఎన్నికల ప్రక్రియలో పోలింగ్ అధికారి, సహాయ పోలింగ్ అధికారి, బూత్ ఏజెంట్, పలు అధికారుల పాత్రను విద్యార్థులు నిర్వహించారు. విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు పునాదని ఓటు హక్కును వినియోగించుకోవడం తన కర్తవ్యమని విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, ఎలక్షన్ డీటీ కిరణ్, కళాశాల ప్రిన్సిపల్ మధుసూధన్ శర్మ, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళల రక్షణే షీ-టీమ్స్ ప్రధాన లక్ష్యం : ఏఎస్పీ

నవతెలంగాణ-కందనూలు



మహిళల రక్షణే షీ-టీమ్స్ ప్రధాన లక్ష్యమని అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ అన్నారు. మహిళలు, బాలికలు ఆకతాయిల వల్ల, మరేవిధమైన వేధింపుల వల్ల గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చన్నారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం షీ-టీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయన్నారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకొచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌లకు గురైనా, మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపు లకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భ యంగా షీ-టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామన్నారు. షీ-టీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ బృందాల ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహన కల్పిస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరిలో షీ-టీమ్స్‌కి మొత్తం 14 పిటీషన్‌లు రాగా అందులో ఎఫ్ఐఆర్ 8లు, 2 పెట్టి కేసులు, 5 కౌన్సిలింగ్‌లు చేయించామన్నారు. చిన్న పిల్లల రక్షణ విషయంలో పోలీ సు శాఖ పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు. మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించి, వాటి లో ఫొటోలు, వీడియో లు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధిం చి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నేరుగా సంప్రదించలేని వారు 8712657676 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

అందుబాటులో లేని డాక్టర్

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ డెస్క్

నల్లమల్ల ప్రాంతమైన నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండలంలో ప్రభుత్వ దావఖానలో డాక్టర్లు లేక రోగులు ఇబ్బందికి గురవుతున్నారు. మండల కేంద్రం





లోని శుక్రవారం ప్రభుత్వ దవాఖానను గ్రామస్తులు, బీజేపీ నాయకులు సందర్శించారు. గత కొద్ది రోజులుగా డాక్టర్లు, సరిపడా సిబ్బంది లేక రోగులు ఇబ్బంది పడుతున్నారని వెంటనే డాక్టర్‌ను, సరిపడా సిబ్బందులను నియమించాలని వారు కోరారు. గ్రామస్తులు మాట్లాడుతూ నల్లమల ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు 108 అంబులెన్స్ లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గతంలో ఈ దావఖానకి అంబులెన్స్ ఉన్న అధికారులు అమ్రాబాద్ దావఖానకు తరలించాలన్నారు. వెంటనే మా మండలానికి అంబులెన్స్ నియమించాలని లేనియెడల రోడ్లపైన ధర్నాలు చేస్తామని వారు తెలిపారు. సంబంధించిన అధికారులు ప్రభుత్వ దవఖానను పట్టించుకోవాలని గ్రామస్తులు, బీజేపీ నాయకులు కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మల్లేష్, రవి, రాము ఉన్నారు.

పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండల కేంద్రంలో శుక్రవారం సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి కురుమయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో జటప్రోల్, ఎంగంపల్లి తండా, గోప్లాపూర్, మంచాలకట్ట, కొండూరు గ్రామాల్లో ఉన్న సాగుభూమి ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలన్నారు. ఏళ్ల నుంచి పేదలు సాగు చేసుకుంటున్న సాగు భూములకు, గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని, ప్రభుత్వాలు కాలయాపన చేస్తూ కాలం గడిపాయన్నారు. ఈ ప్రభుత్వమైనా పట్టాలిచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం బాధ్యతగా ఇంటి నిర్మాణానికి రూ.10లక్షలు ఇవ్వాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఇంటి నిర్మాణానికి రూ.15లక్షల ఇవ్వాలని, ఇప్పటికే నిర్మించి ఉన్న డబల్ బెడ్ రూమ్, రాజీవ్ స్వగృహ, రాజు గృహకల్ప ఇళ్లను పేదలకు పంచాలన్నారు. గత మూడేళ్లుగా పేదలు లక్షలాదిమంది ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని, వారికి తక్షణమే పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు హనుమంతు ఎల్లగౌడ్, శ్రీనివాసులు, శాఖ కార్యదర్శులు గుగ్గిల శ్రీనివాసు, తిమ్మస్వామి పాల్గొన్నారు.

ఘనంగా సైన్స్ రంగోళి పోటీలు

కందనూలు : జిల్లా కేంద్రంలోని నెల్లికొండ సైన్స్ డిగ్రీ కళాశాలలో సైన్స్ డేను పురస్కరించుకొని విద్యార్థులకు కళాశాల ఆవరణలో సైన్సు సబ్జెక్టుకు సంబంధించిన రంగోళి పోటీలను నిర్వహించారు. విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని రంగోళిలో వివిధ రకాల సైన్స్ ఆర్టికల్స్‌ను ముగ్గుల రూపంలో ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తానా, సైన్స్ అధ్యాపకులు షేక్ ఖాజా బీ, వనిత, ఉమాదేవి, రమ్య పాల్గొన్నారు.

కిచకుడికి దేహశుద్ధి

తిమ్మాజిపేట : మండల కేంద్రంలో ఓ విద్యార్థిని లైంగికంగా వేదించిన కీచకుడికి దేహశుద్ధి చేసిన సంఘటన శుక్రవారం తెలిసింది. దీనికి సంబంధించిన వివరాలు మండల కేంద్రంలోని ఓ పాఠశాలలో ఓ వ్యక్తి నాన్‌టీచింగ్ విధులు నిర్వహిస్తున్నాడు. అదే పాఠశాలలో పదో చదువుతున్న ఓ విద్యార్థినిని మానసికంగా, లైంగికంగా వేధించి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. దీంతో ఆ విద్యార్థిని భయంతో పాఠశాలకు వెళ్లడం మానేసింది. పాఠశాలకు ఎందుకు పోవడం లేదని విద్యార్థినిని తల్లిదండ్రులు ప్రశ్నించగా పాఠశాలలో జరిగిన విషయాన్ని తెలిపింది. పాఠశాలలో జరిగిన విషయాన్ని కాలనీవాసుల దృష్టికి తీసుకురాగా తల్లిదండ్రులు కాలనీవాసులు, గ్రామస్తులు పాఠశాలకు వెళ్లి నిలదీసి ఆ కిచకుడికి దేహశుద్ధి చేశారు. ఈ పాఠశాలకు రాకుండ వేరే పాఠశాలకు వెళ్లాలని ప్రధానోపాధ్యాయునికి విద్యార్థి తల్లిదండ్రులు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జిల్లా విద్యాధికారికి సరెండర్ చేస్తామని విద్యార్థి తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు.

వేసవిలో మొక్కలు ఎండిపోకుండా చూడాలి

• కలెక్టర్ కోయ శ్రీహర్ష



ఊట్కూర్: వేసవిలు మొక్కలు ఎండిపోకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వివిధ అంశాలతో అధికా రులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో కూడా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ కూలీలను పెంచి పనులు చేయించాలని, వారికి పేమెంట్ వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇక్కడ కూడా తాగునీటి పైప్ లైన్లు లీకేజీ లేకుండా చూసుకోవాలని సూచించారు. రోడ్డు డ్యామేజీ కాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్ డీ ఏ, ఎంపీడీవో , తహసీల్దార్ , పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

4

నారాయణపేట-గద్వాల

శనివారం | మార్చి 02, 2024 | www.navatelangana.com

జిల్లాలో 30, 30 (ఎ) పోలీసు యాక్ట్ అమలు : డీఎస్పీ



నారాయణపేటటౌన్ : జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల రోజుల (మార్చి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని డీఎస్పీ ఎన్. లింగయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రకారం పోలీసు అధికారులకు ముందస్తు అనుమతి లేకుండా జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రజా ధనానికి, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని కోరారు. ఎలాంటి అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు : ఎస్పీ



జోగులాంబ గద్వాల : గద్వాల్ పట్టణం తో పాటు జిల్లా వ్యాప్తంగా ప్రాపర్టీ నేరాలు జరగకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ రితిరాజ్ తెలిపారు. అందులో భాగంగా రైల్వే స్టేషన్ చుట్టు ప్రాంతాలలో పెట్రోలింగ్ ను పెంచడం తో పాటు ఏఆర్, సివిల్ సిబ్బంది తో ఫూట్ పెట్రోలింగ్ టీమ్స్‌ను కూడా ఏర్పాటు చేసి నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో బాగంగా పట్టణంలోని కాలనీ వాసులతో సీసీ కెమెరాల ప్రాధాన్యత , ఉపయోగం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి కొత్తగా సీసీ కెమేరాల ఏర్పాటు చేసుకునే టట్లు ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు పలు కాలనీల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకువచ్చినట్లు పేర్కొన్నారు. గద్వాల్ సర్కిల్ పరిధిలోని సిబ్బంది తో ప్రత్యేక టీమ్స్‌ను ఏర్పాటు చేసి రాత్రి సమయాలలో తిరిగే బీట్స్‌ను మరిన్ని పెంచామన్నారు. పట్టణంలో వ్యాపార సముదాయాలను రాత్రి 10:30 గంటలకు క్లోజ్ చేయించాలని, తద్వారా రాత్రి 11:00 గంటల నుంచి పట్టణం లో తిరిగే వారిని వివరాలు అడిగి తెలుసుకొని పంపడం అనుమానాస్పద వ్యక్తులను విచారించాలని సూచించారు. గత నెలలో గద్వాల్ పట్టణంలో పని చేయని 103 సీసీకెమేరాలను పునరుద్ధరించి, వీటికి అదనంగా ఎక్కువగా ప్రాపర్టీ కేసులు జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ పని చేయని సీసీ కెమెరాలను పునరుద్ధరించడం తో పాటు మరి కొన్ని సీసీకెమెరాలను కొత్తగా ఏర్పాటు చేసినట్లు వివరించారు. పట్టణంలో రాత్రి సమయాలలో నిర్మానుష్యంగా ఉండే ప్రాంతాలను గుర్తించి మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి స్ట్రీట్ లైట్స్ ను ఏర్పాటు చేయడం , ఇంటి భద్రతా పై కాలనీలలో అవగాహనా కార్యక్రమాలు చేపట్టి సెంటర్ లాక్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవడం, ఇల్లును విడిచి వేరే ఊర్లకు వెళ్ళేటప్పుడు పక్క ఇంటి వారిని కనిపెడుతూ ఉండమని చెప్పటం లేదా పోలీస్ వారికి సమచారం ఇవ్వడం, ఆ సమయంలో విలువైన వస్తువులను ఇంట్లో పెట్టుకోకుండా బ్యాంక్ లాకర్స్ లలో పెట్టుకోవడంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. గతంలో దొంగతనం కేసులలో ఉండే నిందితులను వెరిఫై చేయటం, రాత్రి సమయంలో అనుమానాస్పదంగా కనిపించే వారిని పాపిలాన్ డివైజ్ ద్వారా ఫ్రింగర్ ఫ్రింట్స్ తిసుకొని పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆస్తిపన్ను వడ్డీపై 90శాతం రాయితీ

• మున్సిపల్ కమిషనర్ సునీత



నారాయణపేటటౌన్ : ఆస్తి పన్ను వడ్డీ పై 90శాతం రాయితీ గ్రేటర్ తో పాటు అన్ని పురపాలికల్లో వన్ టైమ్ సెటిల్ మెంట్ పథకం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు నారాయణపేట మున్సిపల్ కమిషనర్ సునీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రం లోని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు అన్ని మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను వడ్డీపై 90 శాతం రాయితీ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆ మేరకు పురపాలక శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎం.దానకిశోర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వడ్డీ మాఫీ కోసం ఏక మొత్తం పరి ష్కార (వన్ టైమ్ సెటిల్‌మెంట్) పథకాన్ని అమలు చేస్తున్నట్లు ప్రకటి ంచారు. 2022-23 ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న పన్ను బకాయిలపై వడ్డీని 90 శాతం మాఫీ చేస్తాం. 2023 ఆర్థిక సంవత్సర బకాయిలను వడ్డీతో సహా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఎవరైనా చెల్లించిన పక్షంలో ఆ 90 శాతం వడ్డీ రాయితీ మొత్తాన్ని తరవాత సంవత్సరం చెల్లించాల్సిన ఆస్తి పన్నులో సర్దుబాటు చేస్తామని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

కాంగ్రెస్ హయాంలో గ్రామాల అభివృద్ధి



• సింగల్ విండో మాజీ చైర్మన్ ఎల్కోటి నారాయణరెడ్డి

ఊట్కూర్ : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఊట్కూర్ సింగల్ విండో మాజీ చైర్మన్ ఎల్కోటి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తిప్రస్‌పల్లి గ్రామంలో ఎస్ ఆర్ ఈ జీ ఎస్ పథకంలో భాగంగా ఐదు లక్షల రూపాయలతో నిర్వహించే సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్కోటి నారాయణరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగం, వెంకటేష్ గౌడ్ తదితరులు మాట్లాడుతూ మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సహకారంతో గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

లక్ష్యంతో ముందకు సాగాలి : ఎంఈఓ



ఊట్కూర్ : విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యం ఏర్పరుచ్చుకొని ముందుకు సాగాలనిఎంఈఓ వెంక టయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింగప్ప అన్నారు. శుక్రవారం మండలంలోని మల్లెపల్లి యూపీఎస్ పాఠశాలలో స్వప రిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తరగతుల నిర్వహణ చాలా చక్కగా నిర్వహించారు. విద్యార్థులు తరగతి గదుల్లో టీ.ఎల్.ఎం ఉపయో గిస్తూ విద్యా ర్థులకు పాఠాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి వెంకటయ్య, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు సత్యానారాయణ, డీఆర్పి శ్రీకాంత్ ,సీఆర్‌పీ కా రాజశేఖర్ సందర్శించి ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌గా తరుణ్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బిందుశ్రీ , డీఈవోగా మనోజ్ ఎంఈఓగా ఎస్ భవానీ, ఉపాధ్యాయులు గా మల్లేష్ మౌనిక , అలేఖ్య, శ్రీవాణి, మమత ,నందీశా, రేణుక, వైవిధ్య ,మహాలక్ష్మి, మనీష, తారేషా, మహేశ్వరి ,కావేరి బాలమణి, రాము, మల్లేష్, రవితేజ ,శేఖర్‌లు వ్యవహరించారు ఈ సందర్భంగాఎంఈఓ, ప్రధానోపా ధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే ఉన్నతమైన లక్ష్యాలు ఏర్పర్చుకోవాలని స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా తెలుసుకుంటారని ,అదేవిధంగా విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలు పెట్టుకొని కష్టపడి జీవితంలో ఎలా ఉన్నత స్థాయికి చేరుకోవాలో సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణ , వసుంధర , స్రవంతి , ఆదాం, గ్రామస్తులు నర్సిములు, మల్లేష్ , పాఠశాల పూర్వ విద్యార్థులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ..
కట్టుదిట్టంగా పబ్లిక్ పరీక్షలు నిర్వహించాలి

• రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి


నారాయణపేటటౌన్ : ప్రశాంత వాతావరణంలో కట్టుదిట్టంగా పబ్లిక్ పరీక్షలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , డీజీపీ, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి ఇంటర్, 10వ తరగతి పరీక్షల నిర్వహణ, ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయని, మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు, మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు 10వ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని , దీనికోసం పకడ్బందీ ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇంటర్, 10వ తరగతి పరీక్ష కేంద్రాల లోపలికి ఎవరూ సెల్ ఫోన్ తీసుకుని వెళ్లడానికి వీలులేదని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా అవసరమైన రూట్లలో బస్సు సర్వీసులు నడపాలని, కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎక్కడ చిన్న పొరపాటు కూడా జరగకుండా సజావుగా పరీక్ష నిర్వహించాలని సూచించారు. అర్హులకి ప్రభుత్వ గ్యారెంటీ పథకాలు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రతి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో, అదే విధంగా మున్సిపాలిటీలో అవసరమైన మేర ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు కోసం అవసరమైన మేర డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని, ప్రతి ప్రజాపాలన సేవా కేంద్రంలో అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్ తదితర సామాగ్రి సిద్ధం చేసుకోవాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులతో మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలకు ఎవరూ సెల్ ఫోన్ తీసుకొని రావద్దని, ఈ అంశాన్ని మరోసారి స్పష్టం చేస్తూ ప్రతి పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం మరో రెండు గ్యారెంటీ పథకాల అమలుకు శ్రీకారం చుట్టిందని, రూ.500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా పథకాలను అమలు చేస్తుందని, ఇందుకోసం లబ్దిదారుల ఎంపికకు మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. తెల్ల రేషన్ కార్డు, ఆధార్ సంఖ్య, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ ప్రజా



పాలన దరఖాస్తుల్లో సమర్పించిన వారందరికీ పథకాలు అమలవుతాయని, ఇప్పటి వరకు సదరు సమాచారం ప్రజాపాలన దరఖాస్తులలో సమర్పించని వారు ప్రజాపాలన సేవా కేంద్రాలలో తమ వివరాలు అప్డేట్ చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో జెడ్.పీ. సీ ఈ.ఓ జీ. బీ. శైలజ , జిల్లా విద్యాశాఖ అధికారి ఘనీ, డీఎస్పీ లింగయ్య, డీ. ఈ. ఐ. ఓ. రియాజ్ హుస్సేన్ , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సజావుగా ఎన్నికలు జరిగేలా సహకరించాలి

• అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు



జోగులాంబ గద్వాల : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల ఉప ఎన్నికలు సజావుగా జరిగేలా రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముసిని వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్‌లో స్థానిక సంస్థల ఉప ఎన్నికలపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఉప ఎన్నికలకు సంబంధించి రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పకుండా పాటించాలన్నారు. కేంద్రం షెడ్యూల్ ప్రకారం మార్చి 4న నోటిఫికేషన్ విడుదల అవుతుందని, మార్చి 11 న నామినేషన్ లకు తుది గడువు, మార్చి 12న నామినేషన్ ల పరిశీలన, మార్చి14 నామినేషన్ ల ఉపసంహరణకు తుది గడువు, మార్చి 28 ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించనునట్లు , ఏప్రిల్ 2న ఓట్ల లెక్కింపు, ఏప్రిల్ 4తో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని ఆయన తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాకు సంబంధించిన స్థానిక సంస్థల ఓటర్లకు పోలింగ్ స్టేషన్ గద్వాల్ జెడ్పి మీటింగ్ హాల్ నందు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాకు సంబంధించిన స్థానిక సంస్థల ప్రతి నిధులు జడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్లు, శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు ఇందులో ఓటర్లుగా ఉంటారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఏ విధంగానైతే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందో అదే విధంగా ప్రవర్తన నియమావళి స్థానిక సంస్థల ఎన్నికల్లోను ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ సీ సెక్షన్ సూపరింటెండెంట్ నరేష్ , గద్వాల తహసీల్దార్ వెంకటేశ్వర్లు , ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ సురేష్ , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం విజయవంతం



మక్తల్ : లయన్ రామ్‌రెడ్డి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సేవా భవనం వద్ద ఉచిత కంటి వైద్య శిబిరంను లయన్ బీ.అంబాదాస్‌రావు అధ్యక్షతన లయన్ అనుగొండ శ్రీనివాసులు విజన్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ సహకారంతో నిర్వహించిన ఎనిమిదవ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం విజయ వంత మైంది. సర్వేంద్రియానం..నయనం ప్రధానం.. చూపు లేని వారికి కంటిపొరలు ఉన్నవారికి కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ద్వారా కంటి శస్త్ర చికిత్సలు చేయించి ఈ సంవత్సరం ఇప్పటివరకు దాదాపు 350 మందికి మక్తల్ నియోజకవర్గం స్థాయిలో చూపుని ప్రసాదించిన ఘనత లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ బీమాకు దక్కిందని, ఈ శిబిరంలో 150 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా 53 మందికి కంటి పొరలు సమస్యలు ఉన్నట్టుగా గుర్తించి వారిని కంటి ఆపరేషన్ నిమిత్తం మహబూబ్ నగర్ జిల్లా రామ్ రెడ్డి లయన్ హాస్పిటల్ కు ప్రత్యేక వాహనంలో తరలించారు. ఈ కార్యక్రమంలో లైన్ సభ్యులు సెక్రటరీ వాది రాజ్ , కోశాధికారి అంజన్ ప్రసాద్ , రీజియన్ చైర్మన్ రమేష్ రావు , లయన్ బీ. చంద్రకాంత్‌గౌడ్ , జాయింట్ సెక్రటరీ లయన్ పృథ్వీరాజ్ , లయన్ సత్యాంజనేయులు, కట్టా వెంకటేష్, లైన్ టీ రాకేష్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో ..మద్యం సేవిస్తే చర్యలు తప్పవు : ఎస్ఐ



గట్టు : బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుం టామని గట్టు మండల ఎస్ఐ రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల కేంద్రంతో పాటు తదితర గ్రామాలలో ఎక్కడైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని, పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్ల వెంబడి బహిరంగ ప్రదేశాల్లో కొంతమంది మద్యం సేవిస్తూ ప్రజలకు ఆటంకం కలిగిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకోసం తాను ప్రతిరోజూ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నిబంధనలకు వ్యతిరే కంగా ఆటోలో అత్యధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకొని ప్రయా ణం చేస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లైసెన్సు లేకుండా ప్రయాణించే వారిపై చర్యలు తప్పవని అన్నారు.

అమరవీరులకు ఘన నివాళి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణకు చట్టబద్ధత సాధించి మాదిగ అమరులకు నిజమైన నివాళులు అర్పిస్తామని రామేశ్వరి కురుమన్న మాదిగ అన్నారు. శుక్రవారం మాదిగ అమరవీరుల సంస్మరణ కార్యక్రమం ఎంఆర్‌పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ " జాతి అస్థిత్వం కోసం, ఆత్మగౌరవం కోసం, హక్కుల కోసం తృణప్రాయంగా ప్రాణాలు అర్పించిన వీరులు ఎప్పుడూ మాదిగ ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారని అన్నారు. ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు సామాజిక, ఆర్థిక , రాజకీయ అభివృద్ధి చెందేందుకు మరో మార్గం లేదని,ఇందుకు రాజీలేని పోరాటం చేస్తున్నామన్నారు. అయితే గత పాలకులు చేసిన మోసం, నిర్లక్ష్యం, ద్రోహం వల్లే మాదిగ బిడ్డలు యుద్ధంలో నేలకొరిగారని అన్నారు. అమరవీరుల త్యాగాలు, వేలాది మంది కార్యకర్తల శ్రమ, లక్షలాది ప్రజలు పెట్టుకున్న నమ్మకంతో ఎస్సీ వర్గీకరణ పోరాటం ప్రసుతం అంతిమ దశకు చేరుకుందని అన్నారు. సుప్రీం కోర్టులో జరిగిన విచారణ అలాగే ఎస్సీ వర్గీకరణ కోసం ప్రధానమంత్రి ప్రత్యేక చొరవ చూపిన నేపథ్యంలో విజయ పిలుపు కోసమే మాదిగలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణను సాధించి మాదిగ అమరవీరులకు ఘన నివాళులర్పిస్తామని అన్నారు. మాదిగ అమరవీరుల ఆశయసాధనకు జాతి యావత్తు పునరంకితమై ముందుకుసాగాలని అన్నారు. వీరులకు ఏనాడు మరణం ఉండదని, చరిత్రలో చిరస్మణీయులుగా చిరకాల కీర్తించబడుతారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించేంత వరకు ఉద్యమం ముందుకు సాగుతుందని అన్నారు.



గట్టు : ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ సాధించుకున్నప్పుడే అమరవీరులకు మనమిచ్చే ఘనమైన నివాళి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఏసన్న అన్నారు. శుక్రవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ ఆదేశాల మేరకు.. గట్టు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఏసన్న ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాల పాటు మౌనం పాటించి ఉద్యమ జోహార్లతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో భాగంగా ఏబీసీడీ వర్గీకరణ సాధించుటకై మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో బండారి డేవిడ్ , తూము ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్, మిట్ట దొడ్డి ఇమ్మనియేలు, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు బలిగేరా ముక్కరయ్య , ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు ఎంజి.నర్సిహులు , గట్టు గోపాల్ , గట్టు బస్వరాజు , జీ.వీరేష్, రాము, వై.బాబు , మిట్టదొడ్డి రాజేష్ ,మాచర్ల గ్రామ అధ్యక్షులు కేపీ. అగస్టిన్ , మిట్ట దొడ్డి గ్రామ అధ్యక్షులు దాసరి యాదగిరి, అరగిద్ద నూనె తిమ్మప్ప, గొర్లఖాన్ దొడ్డి తిమ్మప్ప, లింగపురం మోష, లింగపురం స్వామిదాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

గట్టు : మండల కేంద్రంలో జూనియర్ కళాశాలలో శుక్రవారం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఇట్టి పరీక్షకు 371 గాను 363 మంది విద్యార్థులు హాజరయ్యారు.8 మంది గైర్హాజంయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ పీ. శశిధర్ రెడ్డి , డిపార్ట్మెంట్ ఆఫీసర్ కృష్ణ వర్ధన్ తదితరులు తెలిపారు.

నేటినుంచి కృష్ణా నది బ్రిడ్జిపై..
వాహనాల రాకపోకలు షురూ

మక్తల్ : మక్తల్ నియోజకవర్గంలోని రాష్ట్ర సరిహద్దుల్లో కృష్ణ నదిపై ఉన్న రోడ్డు బ్రిడ్జి జాతీయ రహదారి 167 పై మార్చి 2న తెల్లవారుజామున 4 గంటల నుంచి వాహనాల రాకపోకలు కొనసాగుతాయని రాయచూర్, మక్తల్ పోలీసులు తెలిపారు. కృష్ణా నదిపై ఉన్న రోడ్డు బ్రిడ్జీపై రోడ్డు గుంతలు పడి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగడంతో బ్రిడ్జీ మరమ్మతుల కారణంగా గత 45 రోజుల క్రితం జనవరి 17 నుంచి వంతెన పై వాహనాల రాకపోకలను నిలిపివేశారు. బ్రిడ్జీ పై ఉన్న పాత రోడ్డుని తొలగించి కొత్త సిమెంట్ రహదారిని ఏర్పాటు చేసేందుకు ఇటు తెలంగాణ అటు కర్ణాటకకు రాకపోకలు నిలిచి పోయాయి. ప్రస్తుతం బ్రిడ్జీ మరమ్మతులు క్యూరింగ్ పనులు పూర్తైనందున రాకపోకలు ప్రారంభం అవుతాయని తెలిపారు.

శ్రీశైలానికి బయలుదేరిన శివస్వాములు

ధరూర్ : మండలంలోని నీలహల్లి గ్రామ ఆంజనేయస్వామి ఆలయంలో శివస్వాములు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. మార్చి 8న మహాశివరాత్రి సందర్భంగా మండల దీక్ష, అర్థ మండల దీక్ష స్వీకరించిన శివ స్వాములు ఈ దీక్షా విరమణ సమయంలో జ్యోతిర్ముడిని శ్రీశైలంలో సమర్పిస్తారు. శుక్రవారం తెల్లవారుజామున శివుడికి అభిషేకాలు నిర్వహించి, అనంతరం జ్యోతిర్ముడి వేసుకొని, నీలహాల్లీ నుంచి 16 మంది శివ స్వాములు శ్రీశైలంకి బయలుదేరారు. వీరిని గ్రామప్రజలు, శివ భక్తులు, పలు దేవాల యాలకు డోల్ల చప్పులతో ఊరేగింపుగా వెళ్లి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, శివభక్తులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

క్రిష్టా : మండలంలోని మురహరదోడ్డి గ్రామంలో కృష్ణ నది నుంచి గురువారం అర్ధరాత్రి నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను శుక్రవారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో పట్టుకున్నట్లు ఎస్సై షేక్ మహమ్మద్ నవీద్ తెలిపారు. ఇసుక తరలిస్తున్న డ్రైవర్ మురహరి దొడ్డి గ్రామానికి చెందిన కుమ్మరి రాజు పై కేసు నమోదు చేయడంతో పాటు ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కారు,బైక్ ఢీకొని.. ఇద్దరికి తీవ్ర గాయాలు





మాగనూర్ : మండల కేంద్రంలో శుక్రవారం మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో పోలీస్ స్టేషన్ సమీపంలో ఎన్‌హెచ్ -167 రోడ్డుపై కారు, బైకు ఢీకొన్నాయి. దీంతో బైక్ పై నుంచి పడిన వేమారెడ్డి, వీరారెడ్డికి బలమైన గాయాలయ్యాయి. వారు ఇద్దరూ ఉదయము ఇరికి చెడు గ్రామం నుంచి ఇద్దరు స్నేహితులు రాయచూరు మీదుగా మొక్కలకు తమ వ్యక్తిగత పనుల కోసం బయలుదేరగా మార్గమధ్యలో మాగనూరు మండల పోలీస్ స్టేషన్ సమీపంలో కారు, బైక్ ఢీకొన్నాయి. ఇట్టి విషయాన్ని వేమారెడ్డి భార్యకు తెలుపగా వారు హుటాహుటీనా మాగనూరు పోలీస్ స్టేషన్ కు చేరు కున్నారు.ఇట్టి విషయంపై ఫిర్యాదురాలు పల్లవి భర్త వేమారెడ్డి(34), ఇరికిచెడు గ్రామం, కేటిదొడ్డి మండలం, జోగులాంబ గద్వాల జిల్లా నివాసుల వారు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, భర్తకు కుడికాలు, కుడి చేయికి బలమైన గాయా లయ్యాయి. ఇందులో కార్ డ్రైవర్ పేరు తెలుసుకునగా అతని పేరు సగరం మధు, తండ్రి నరసింహులు (25) నివాసం మగనూర్‌పై , వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వైభవంగా ఎల్లమ్మ సిరిమానోత్సవం

• దప్పుల మూతలు ...బోనపు నైవేద్యాలు,
• ఇతర రాష్ట్రాల నుంచి వేలాదిగా వచ్చిన భక్తులు

కోస్గి : పేదల ఆరాధ్య దైవం.. పోలేపల్లి ఎల్లమ్మ సిరిమానోత్సవం వైభవంగా జరిగింది. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలంలోని పోలేపల్లి ఎల్లమ్మ ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. దప్పుల మోతలు.. కోడిపుంజు, బోనపు నైవేద్యాలు అమ్మవారికి సమర్పించి తమ కోరికలను తీర్చుకున్నారు. సాయంత్రం అమ్మవారి విగ్రహాన్ని పల్లకీలో తీసుకెళ్లి జల్దీ బాయ్ నుంచి ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. అనంతరం సిడే లో (తోట్లేలలో)అమ్మవారి విగ్రహాన్ని ఉంచి ఆలయం చుట్టూ ఐదు సార్లు ప్రదక్షణలను చేపట్టారు. ఉత్సవాలను తిలకించేందుకు మహారాష్ట్ర, సోలాపూర్, బీవండి, గుజరాత్,కర్ణాటక,సూరత్, అహ్మదాబాద్ దూర ప్రాంతాల నుండి తీర్చుకున్నారు కోరికలను తీర్చుకున్నారు. మాజీ ఎమ్మెల్యే గురునాథ్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు.ప్రజలకు రవాణా సౌకర్యం నిమిత్తం కోస్గి, తాండూర్, మహబూబ్‌నగర్, పరిగి, డిపోల నుంచి ప్రత్యేక జాతర బస్సులను నడిపారు. జాతర ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తును ఏర్పాటు చేశామని ఎస్సై శేఖర్ తెలిపారు. దొంగతనాలు జరుగకుండా భక్తులు అప్రమత్తంగా ఉండాలని, విలువైన వస్తువులు, ఆభరణాలు, సెల్ ఫోన్లు, పర్సులు, బ్యాగులు జాగ్రత్తపరచుకోవాలని అవగాహన కార్యక్రమాన్ని సైతం చేపట్టినట్లు పేర్కొన్నారు.